# సన్న్యాసోపనిషత్తు

– బ్రహ్మశ్రీ కపిలవాయి రైవత

**ఉపోద్ఘాతము :**

**అథ అతః సన్న్యాసోపనిషదం వ్యాఖ్యాస్యామః । యోఽనుక్రమేణ సన్న్యస్యతి, స సన్న్యస్తో భవతి ।** సన్న్యాసోపనిషత్ విద్యను వ్యాఖ్యానించుకుంటున్నాము. ఎవడైతే బ్రహ్మచర్య–గృహస్థ–వానప్రస్థ–ఆశ్రమ అనుక్రమంగా సన్న్యాసాశ్రమం స్వీకరిస్తాడో, అట్టివాడు 'సన్న్యస్తుడు' అగుచున్నాడు.

ఎవరు 'సన్న్యాసి' అని అనబడుచున్నారు ? సన్న్యస్తుడు ఎలా అవుతాడు ? అనగా ఎవడైతే తనను తానుగా సమస్త కర్తృత్వమును రహస్యంగా హృదయమున పదిలపరచుకొని, జగత్ – దర్శనము చేస్తూ ఉంటాడో, అట్టివాడు, 'సన్న్యస్తుడు' – అగుచున్నాడు.

తల్లి తండ్రి భార్య పుత్ర బంధువుల యొక్క అనుమోదము పొంది, వైశ్వానర ఇష్టిని ఋత్విక్కుల సహాయంతో నిర్వర్తించాలి. తనకున్న సర్వస్వము సమర్పించి వేయాలి. శిఖతో సహా కేశములను విసర్జించి వేయాలి. యజ్ఞోపవీతమును త్రెంచి వేయాలి. పుత్రుని వైపు చూచి 'నీవే బ్రహ్మమువు, నీవే యజ్ఞమువు, నీవే సర్వము' అని అనుమంత్రణము చేయాలి. పుత్రులు లేనివాడైతే, తనను తానే 'త్వం బ్రహ్మ' మొదలైన మంత్రములతో అనుమంత్రనము చేయాలి. ఇక ఏ మాత్రము వెనుతిరగకుండా తూర్పుదిక్కుగా గాని, ఉత్తరదిక్కుగా గానీ వెళ్లటము ప్రారంభించాలి (ప్రవ్రజేత్).

త్రైవర్ణికులనుండి భిక్షను పొందుతూ అరచేయిని పాత్రగా చేసి ఆహారము భుజించాలి. రుచిపై దృష్టి లేకుండా ఔషధమనే భావనతో భుజించాలి. దొరికినంత

ఆహారమును ప్రాణసంధారణ కొరకు మాత్రమే స్వీకరించాలి. శరీరవృద్ధికై ఉద్దేశ్యించరాదు. వేరు ప్రదేశములలో సంచారుడై ఉండాలేగాని ఒక్కచోటనే ఉండి పోరాదు. గ్రామంలో ఒక్కరాత్రి, నగరంలో ఐదురాత్రులు నివసించాలి. చాతుర్మాస్యముగా వర్షాకాలంలో 4 మాసములు ఒక్కచోటే ఉండవచ్చు. **'పక్షా వై మాసా ఇతి ద్వౌ మాసౌ వా వసేత్'** నాలుగు పక్షములు (2 నెలలు) చాతుర్మాస్యవ్రతము నిర్వర్తిస్తూ ఉండవచ్చు. ముతకవస్త్రము, నారబట్టలుగాని ప్రతిగ్రహించవచ్చు. వేరే వస్త్రమును స్వీకరించరాదు. సన్యాసధర్మములు, తపస్సు, వీడనివాడై ఉండాలి.

సన్న్యాసికి ఏది యజ్ఞోపవీతము? ఏది శిఖ ? ఆతనికి ఉపస్పర్శనం ఏది ? సన్న్యసించినవానికి ఆత్మధ్యానమే యజ్ఞోపవీతము. ఆత్మవిద్యయే శిఖ. దేనిపట్లా విరోధము లేనివాడై, పొట్టను భిక్షపాత్రగా భావించువాడై, తటాక నదీ తీరములందు నివసించలెను. సన్న్యాసికి పగలు – రాత్రి భేదము ఉండదు. ఎల్లప్పుడూ పగలుతో సమానమే. ధర్మములను తెలుసుకున్నవాడై అనునిత్యం బ్రహ్మతత్త్వధ్యానంతో ఆత్మానుసంధానం చేస్తూ ఉంటాడు.

అర్హులు – శాస్త్రవిహితములైన చత్వారింశత్ సంస్కారములచే సంస్కృతుడు, సమస్త బాహ్య విషయములపట్ల విరక్తుడై చిత్తశుద్ధి పొందినవాడు, ఆశ, అసూయ, ఈర్ష్య, అహంకారములను దగ్ధము చేసుకొని ఉన్నవాడు, సాధన చతుష్టయ సంపత్తి కలవాడు సన్న్యసించటానికి అర్హుడు. సన్న్యసించటానికి కృతనిశ్చయుడై, విరమించుకున్నచో (వాయిదా వేసినచో) అట్టివాడు మరొక సందర్భంలో నేరుగా కృచ్ఛ్రమాత్రం ఆచరించి పునః సన్న్యాసమును స్వీకరించుటకు అర్హుడు. 1. సన్న్యాసాశ్రమును నిర్లక్ష్యం చేసినవాడు, 2. పతితుడిని సన్యాసి చేసినవాడు, 3. సన్యాసమునకు (సన్యాసి ధర్మాచరణకు) విఘ్నము తలపెట్టినవాడు ఈ ముగ్గురు పతితులు.

అనర్హులు – నపుంసకుడు, పతితుడు, అంగవికలుడు, స్త్రీ సంబంధమై లక్షణములు కలవాడు, చెవిటివాడు, అర్భకుడు, మూగవాడు, వేదప్రమాణములు అంగీకరించనివాడు, కుష్ఠువ్యాధివాడు, వైఖానసుడు, హరద్విజుడు, భృతకుడు, అనగ్నికుడు, నాస్తికుడు, వైరాగ్యము లేనివాడు, వీరు సన్న్యాసము స్వీకరించటానికి అనర్హులు. ఒకవేళ వీరు సన్న్యసించినప్పటికీ కూడా, మహావాక్యోపదేశముకు అర్హులు కారు.

సన్న్యాసాశ్రమము త్యజించిన తరువాత కలిగిన సంతానము, కుంటివాడు, పుచ్చిన గోళ్ళ రోగము కలవాడు, క్షయవ్యాధి బాధితుడు, చర్మరోగి, సంస్కారము లేనివాడు, మరణము సమీపించిన వాడు, మహాపాతకులు, ఉపనయనాది సంస్కారములు అనుసరించనివాడు, ఇతరులకు హాని చేయు స్వభావము కలవాడు, వీరు సన్న్యాసము స్వీకరించటానికి అనర్హులు.

సన్న్యసించు పద్ధతి – **'ఓం భూః స్వాహా'** అని పలుకుచూ శిఖను తీసి, 'హే పరమాత్మా! యశస్సు, బలము, జ్ఞానము, వైరాగ్యము ప్రసాదించమని' వేడుకొనుచూ యజ్ఞోపవీతమును త్రెంచి, **'ఓం స్వాహా'** అని పలుకుచూ వస్త్రములు, మొలత్రాడు నీటిలో విడువాలి. **'సన్న్యస్తం మయా'** అని మూడు సార్లు త్రికరణ శుద్ధిగా అభిమంత్రణము చేసుకొవాలి. **'సఖా మా గోపాయ'** అని వెదురుకర్రను దణ్డముగా ధరించాలి. చిల్లులు, ఎత్తు-పల్లములు లేకుండా సమముగా ఉండాలి. సమమైన కణుపులు కలిగినది, మంచి ప్రదేశంలో పుట్టినది, పురుగులు కొట్టనిదై ఉండాలి. చీలికలు కలిగినది అవరాదు. దణ్డము నేల నుండి ముక్కు వరకు గాని, శిరస్సు వరకు గాని, కనుబొమ్మల మధ్యము వరకుగాని పొడవు ఉన్నది ధరించవలెను. దణ్డము ఎల్లప్పుడూ తన దేహముతోబాటే, ఆత్మసమానంగా సంయోగము కలిగియుండాలి. **'మాతే మా మన్త్రయస్వ సర్వసౌమ్య'** అని కమండలమును గ్రహించాలి. అటు పిమ్మట ఆత్మయోగ పట్టాభిషిక్తుడై సుఖంగా సంచరించవలెను.

**సన్న్యాసము నాలుగు విధములు.** వైరాగ్యసన్న్యాసి, జ్ఞానసన్న్యాసి, జ్ఞానవైరాగ్యసన్న్యాసి, కర్మసన్న్యాసి. 1. ఇంద్రియ గోచరములైన సమస్త బాహ్య విషయములపై తృష్ణ తొలగిపోగా, పూర్వపుణ్యవిశేషం చేత సన్న్యస్తుడైనవాడు వైరాగ్యసన్న్యాసి. 2. శాస్త్రములను పరిశీలిస్తూ, తద్వారా పాపపుణ్యలోకముల అనుభవము ఎట్టిదో గ్రహించినవాడై, జన్మజన్మల దేహవాసనలు, శాస్త్రవాసనలు, లోకవాసనలు వదలి, సాధన చతుష్టయ సంపన్నుడై సన్న్యసించినవాడు జ్ఞానసన్న్యాసి. 3. శాస్త్రములు చెప్పిన మార్గంలో క్రమమైన అభ్యాసముచేత ఆత్మానుభూతిని పొందుచూ, దేహమాత్రావశిష్టము సిద్ధించుకొని, భావనలో ఎప్పుడో సన్న్యాసము స్వీకరించినప్పటికీ, రూపధారీ అగువాడు జ్ఞానవైరాగ్యసన్న్యాసి. 4. బ్రహ్మచర్య-గృహస్థ-వానప్రస్థాశ్రమధర్మాలన్నీ నిర్వర్తించి, వైరాగ్యభావన లేకున్నా ఆశ్రమ క్రమానుసారంగా సన్న్యసించినవాడు కర్మసన్న్యాసి.

మరొక విభాగముగా సన్న్యాసము ఆరు విధములు. కుటీచక, బహూదక, హంస, పరమహంస, తురీయాతీత, అవధూత అని. 1. కుటీరమే ఆశ్రమముగా భావించి నివసించువాడు, శిఖ-యజ్ఞోపవీతం-దండం-కమండలం-కౌపీనము-శాలువాలను ధరిస్తూ ఉంటాడు. తల్లి-తండ్రి-గురువులను ఆరాధించువాడు, చాలా తక్కువ వస్తువులను జీవసాధనములుగా కలిగి ఉంటాడు. ఒక్క ప్రదేశములోనే భుజించు నియము కలిగి ఉంటాడు. త్రిపుండ్రధారి త్రిదండధారి అయి ఉంటాడు. 2. శిఖాధారుడు. శాలువాను ధరిస్తూ ఉంటారు. త్రిపుండ్రములను ధరించును, లోకసంచారియై భిక్షాటనము చేస్తూ ఎనిమిది ముద్దల ఆహారము మాత్రమే తీసుకుంటూ వుంటారు. 3. పొడవైన జుట్టు కలిగి కౌపీనముతో, త్రిపుండ్ర-ఊర్ధ్వపుండ్రములను ధరించి, పరిమిత నియమము లేకుండా భిక్షాటనము చేస్తూ లోక సంచారులై ఉంటాడు. 4. శిఖ-యజ్ఞోపవీతములు లేనివాడై చేతులను భిక్షక పాత్రగా ఐదు ఇళ్ళలో మాత్రమే

భిక్షాటణము చేస్తూ, ఒక కౌపీనం, ఒక శాలువా ధరించి, వెదురు దండముతో కూడి, దేహమంతా భస్మము పూసుకొని, మానసికంగా సర్వాత్యాగి అయి ఉంటాడు. 5. ఆకలి వేసినప్పుడు మూడు ఇళ్లలో మాత్రమే గోముఖవృత్తిచే భిక్ష చేసి భుజిస్తూ, స్వదేహమును మరణించినదానితో సమానముగా దర్శిస్తూ దిగంబరుడై ఉంటాడు. 6. తాను ఆహారం కోసం ఎటూ సంచారం చేయకుండా అప్రయత్నంగా లభించిన దానిని భుజిస్తూ, సమస్తనియమాలకు అతీతుడై సర్వదా ఆత్మస్వరూప అనుసంధానపరుడై ఉంటాడు. అతనికి అన్యమనునదే ఏదీ ఉండదు.

భైక్షము ఐదు విధములు. 1. మాధూకరము – మనస్సుతో ఫలానా ఇల్లు అని ముందుగా సంకల్పించకుండానే 3 లేక 5 లేక 7 ఇళ్లకు తేనెటీగవలె వెళ్ళి భిక్ష స్వీకరించటము. 2. ప్రాక్ ప్రణీతము – ప్రాతఃకాలమున గాని, ముందురోజుగాని ఎవ్వరైనా భక్తితో వచ్చి భిక్ష తీసుకోమని ప్రార్థించగా స్వీకరించుట. 3. అయాచితము – భిక్షాటనమునకు బయలుదేరిన తరువాత ఎవ్వరైనా ఈ రోజు మా ఇంటనే భిక్ష తీసుకోమని ప్రార్థించగా స్వీకరిస్తే అది అయాచితము. ఇట్టిది ముముక్షువుల వద్దే స్వీకరించాలి. లౌకికమైన కోరికలు కలవారి వద్ద కాదు. 4. తాత్కాలికము – సన్న్యాసిని ఎవ్వరైనా బ్రహ్మతత్త్వోపాసన గలవాడు, బ్రాహ్మణుడు భిక్షకు రమ్మని తత్కాలమందు ఆహ్వానించి సమర్పించినది. 5. ఉపపన్నము – ఎవ్వరైనా సిద్ధమైన పదార్థమును తన వద్దకు తెచ్చి సమర్పించినది.

భిక్షాటనకై చేయుచు యతి మ్లేచ్ఛకులములవారి గృహముల వద్ద కూడా భిక్షను గ్రహించవచ్చును. కానీ ఒకేచోట రెండవరోజు కూడా ఆహారమును బృహస్పతితో సమానమైనవారి ఇంటిలో కూడా భిక్షగా గ్రహించరాదు. ఈ విధంగా యాచితమైనా, అయాచితమైనా కూడా భిక్షకమార్గములోనే భిక్షను గ్రహించి సన్న్యాసి దేహమును రక్షించుకోవాలి.

ఆ విధంగా ఉత్తమమైన సన్యాసాశ్రమును పొంది, నిత్యము ఆత్మతత్త్వానుసంధాపరుడైన వానికి ఏ చింతయూ లేదు. నేను, అనేకత్వము అనునదే లేనివాడను. ఏకాత్మగా నిర్వికల్ప-చిత్స్వరూపుడనై, అంతటా ఈ సమస్తముగా ప్రతిబింబించుచున్నట్టివాడను. **ఆత్మనేఽస్తు నమో మహ్యమవిచ్ఛిన్న చిదాత్మనే ఏ అవిచ్ఛిన్న చిదాత్మ** 'నేను' అయి ఉన్నానో అట్టి కేవలాత్మ స్వరూపమునకు నమస్కారములు. అంటూ ఇలా పలు విధములా స్వాత్మధ్యానమగ్నుడై ఉండాలి. అట్టి సన్యాసాశ్రమ తపోధన్యులకు ఉత్తమగతులు కలుగును. కుటీచక సన్న్యాసులకు ఉత్తరోత్తరములు భూ-భువర్లోకములు. బహూదకులకు స్వర్గలోకము. హంస యోగులకు తపోలోకము. పరమహంసలకు సత్యలోకము. తురీయాతీత, అవధూతలకు స్వాత్మస్థానము.

సన్న్యాసము స్వీకరించిన ద్విజుని చూస్తూ సర్వసాక్షి అగు సూర్యభగవానుడు 'ఆహా సన్న్యాస ఆశ్రమము స్వీకరించిన ఈతడు నాకు పూజ్యుడు. ఈయన నా యొక్క సూర్యమండలమును ఛేదించి పరబ్రహ్మమునందు ప్రవేశించగలడు' అని శుభాకాంక్ష వచనములు పలుకుచూ ఉంటారు. ఎప్పుడైతే ఆతడు **'సన్న్యస్తం మయా'** అని పలుకుతూ సన్న్యాసాశ్రమం స్వీకరిస్తాడో, అట్టివాని పూర్వపు 60 కులములు, రాబోవు 60 కులములు ఉద్ధరించబడతాయి. పవిత్రమౌతాయి. ఏ విధంగా అయితే తుషాగ్నిచే పుటమున వేసిన బంగారము మలదోషములన్నీ త్యజించి కాంతి-తేజస్సులతో ప్రకాశిస్తోందో, ఆ విధంగా దేహభావము వలన, సంతానం వలన (సంతానము పట్ల మమకారము; సంకుచితమైన అనురాగములకు సంబంధించిన దోషకర్మల ప్రభావము మొదలైనవి) - ఇవన్నీ కూడా విధి విధానంగా **'సన్న్యస్తం మయా'** అను ప్రేషాగ్నిచే తొలగిపోగలవు.

ఈ సన్న్యాసోపనిషత్ లో చెప్పబడిన విషయములను 'అయ్యా! దయచేసి వివరించి చెప్పండి' అని అడిగినవారికి మాత్రమే బోధించాలి. అన్యాయమార్గముగా (తప్పులు ఎన్నటానికి, చులకన చేయటానికి, అహంకారముతోను) అడిగితే, ఆ విధంగా అడిగినవారికి చెప్పనేకూడదు. ఆత్మతత్త్వము తెలిసిన మేధావి అయి ఉండి కూడా, యతి ఆత్మగురించిన విశేషములను ఏమీ సంభాషించక, జడునివలె ఉండవలెను. కష్టాలు ఎదురైన స్థితిలో తాను ఉపాసించు ప్రణవమే కష్టాలను ఛేదించును. ప్రతిరోజూ 12000 సార్లు ప్రణవమంత్రమును జపించాలి. అలా 12 నెలలు జపించువాడు పరబ్రహ్మమై ప్రకాశించగలడు.

స్వస్తి

# సన్న్యాసోపనిషత్

శ్లో. సంన్యాసోపనిషద్వేద్యం సంన్యాసిపటలాశ్రయమ్ ।
సత్తాసామాన్యవిభవం స్వమాత్రమితి భావయేత్ ॥

ఓం ఆప్యాయంతు మామాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదమ్
మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ
మస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే
మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## 1. ప్రథమోఽధ్యాయః

హరిః ఓం అథాతః సంన్యాసోపనిషదం వ్యాఖ్యాస్యామో
యోఽనుక్రమేణ సంన్యస్యతి స సంన్యస్తో భవతి । కోఽయం సంన్యాస
ఉచ్యతే కథం సంన్యస్తో భవతి । య ఆత్మానం క్రియాభిర్గుప్తం కరోతి
మాతరం పితరం భార్యాం పుత్రాన్బంధూననుమోదయిత్వా యే
చాస్యర్త్విజస్తాన్సర్వాంశ్చ పూర్వవత్ప్రాణిత్వా వైశ్వానరేష్టిమ్
నిర్వపేత్సర్వస్వం దద్యాద్యజమానస్య గా ఋత్విజః సర్వైః పాత్రైః
సమారోప్య యదాహవనీయే గార్హపత్యే వాన్వహార్యపచనే
సభ్యావసథ్యోశ్చ ప్రాణాపానవ్యానోదానసమానాన్సర్వాన్సర్వేషు
సమారోపయేత్ । సశిఖాన్కేశాన్విసృజ్య యజ్ఞోపవీతం ఛిత్త్వా పుత్రమ్
దృష్ట్వాత్వం యజ్ఞస్త్వం సర్వమిత్యనుమంత్రయేత్ ।
యద్యపుత్రో భవత్యాత్మానమేవేమం ధ్యాత్వాఽనవేక్షమాణః
ప్రాచీముదీచీం వా దిశం ప్రవ్రజేచ్చ । త్రిషు వర్ణేషు

భిక్షాచర్యం చరేత్। పాణిపాత్రేణానాశనం కుర్యాత్ ।
ఔషధవదశనమాచరేత్ । ఔషధవదశనం ప్రాశ్నీయాత్ ।
యథాలాభమశ్నీయాత్ప్రాణసంధారణార్థం యథా మేదోవృద్ధిర్న
జాయతే । కృశో భూత్వా గ్రామ ఏకరాత్రం నగరే పంచరాత్రమ్
చతురోమాసాన్వార్షికాన్గ్రామే వా నగరే వాపి వసేత్ ।
విశీర్ణవస్త్రం వల్కలం వా ప్రతిగృహ్ణీయానాన్యత్ప్రతిగృహ్ణీయాద్యద్యశక్తో
భవతి క్లేశతస్తప్యతే తప ఇతి। యో వా ఏవం క్రమేణ సంన్యస్యతి యో వా
ఏవం పశ్యతి కిమస్య యజ్ఞోపవీతం కాస్య శిఖా కథం వాస్యోపస్పర్శనమితి ।
తం హోవాచేదమేవాస్య తద్యజ్ఞోపవీతం యదాత్మధ్యానం విద్యా శిఖా
నీరైః సర్వత్రావస్థితైః కార్యం నిర్వర్తయన్నుదరపాత్రేణ జలతీరే నికేతనమ్ ।
బ్రహ్మవాదినో వదంత్యస్తమిత ఆదిత్యే కథం వాస్యోపస్పర్శనమితి ।
తాన్హోవాచ యథాహని తథా రాత్రౌ నాస్య నక్తం న దివా తదప్యేతదృషిణోక్తమ్ ।
సంకృద్దివా హైవాస్మై భవతి య ఏవంవిద్వానేతేనాత్మానం సంధత్తే ॥

॥ ఇతి ప్రథమోఽధ్యాయః ॥

## 2. ద్వితీయోఽధ్యాయః

ఓం చత్వారింశత్సంస్కారసంపన్నః సర్వతో
విరక్తశ్చిత్తశుద్ధిమేత్యాశాసూయేర్ష్యాహంకారమ్
దగ్ధ్వా సాధనచతుష్టయసంపన్న ఏవ సంన్యస్తుమర్హతి ।
సంన్యాసం నిశ్చయం కృత్వా పునర్న చ కరోతి యః ।
స కుర్యాత్కృచ్ఛ్రమాత్రం తు పునః సంన్యస్తుమర్హతి ॥ ॥ 1 ॥

సంన్యాసం పాతయేద్యస్తు పతితం న్యాసయేత్తు యః ।
సంన్యాసవిఘ్నకర్తా చ త్రీనేతాన్పతితాన్విదుః ॥ ॥ 2 ॥

అథ షండః పతితోఽఙ్గవికలః స్త్రైణో బధిరోఽర్భకో మూకః
పాషండశ్చక్రీ లింగీ కుష్ఠీ వైఖానసహరద్విజౌ
భృతకాధ్యాపకః శిపివిష్టోఽనగ్నికో నాస్తికో వైరాగ్యవంతోఽప్యేతే
న సంన్యాసార్హాః। సంన్యస్తా యద్యపి మహావాక్యోపదేశే నాధికారిణః॥
ఆరూఢపతితాపత్యం కునఖీ శ్యావదంతకః ।
క్షీబస్తథాంగవికలో నైవ సంన్యస్తుమర్హతి ॥ ॥ 3 ॥

సంప్రత్యవసితానాం చ మహాపాతకినాం తథా ।
వ్రాత్యానామభిశస్తానాం సంన్యాసం న కారయేత్ ॥ ॥ 4 ॥

వ్రతయజ్ఞతపోదానహోమస్వాధ్యాయవర్జితమ్ ।
సత్యశౌచపరిభ్రష్టం సంన్యాసం న కారయేత్ ॥ ॥ 5 ॥

ఏతే నార్హంతి సంన్యాసమాతురేణ వినా క్రమమ్ ।
ఓం భూః స్వాహేతి శిఖాముత్పాట్య యజ్ఞోపవీతమ్
బహిర్న నివసేత్ । యశో బలం జ్ఞానం వైరాగ్యమ్
మేధాం ప్రయచ్ఛేతి యజ్ఞోపవీతం ఛిత్త్వా ఓం భూః
స్వాహేత్యప్సు వస్త్రం కటిసూయం చ విసృజ్య సంన్యస్తమ్
మయేతి త్రివారమభిమంత్రయేత్ ।
సంన్యాసినం ద్విజం దృష్ట్వా స్థానాచ్చలతి భాస్కరః ।
ఏష మే మండలం భిత్త్వా పరం బ్రహ్మాధిగచ్ఛతి ॥ ॥ 6 ॥

షష్టిం కులాన్యతీతాని షష్టిమాగామికాని చ ।
కులాన్యుద్ధరతే ప్రాజ్ఞః సంన్యస్తమితి యో వదేత్ ॥ ॥ 7 ॥

యే చ సంతానజా దోషా యే దోషా దేహసంభవాః ।
ప్రైషాగ్నిర్నిర్దహేత్సర్వాంస్తుషాగ్నిరివ కాంచనమ్ ॥ ॥ 8 ॥

సఖా మా గోపాయేతి దండం పరిగ్రహేత్ ।
దండం తు వాణవం సౌమ్యం సత్వచం సమపర్వకమ్ ।
పుణ్యస్థలసముత్పన్నం నానాకల్మషశోధితమ్ ॥ ॥ 9 ॥

అదగ్ధమహతం కీటైః పర్వగ్రంథివిరాజితమ్ ।
నాసాదఘ్నం శిరస్తుల్యం భ్రువోర్వా బిభృయాద్యతిః ॥ ॥ 10 ॥

దండాత్మనోస్తు సంయోగః సర్వథా తు విధీయతే ।
న దండేన వినా గచ్ఛేదిషుక్షేపత్రయం బుధః ॥ ॥ 11 ॥

జగజ్జీవనం జీవనాధారభూతం మాతే మామంత్రయస్వ సర్వసౌమ్యేతి
కమండలుం పరిగృహ్య యోగపట్టాభిషిక్తో భూత్వా యథాసుఖం విహరేత్ ॥
త్యజ ధర్మమధర్మం చ ఉభే సత్యానృతే త్యజ ।
ఉభే సత్యానృతే త్యక్త్వా యేన త్యజసి తత్త్యజ ॥ ॥ 12 ॥

వైరాగ్యసంన్యాసీ జ్ఞానసంన్యాసీ జ్ఞానవైరాగ్యసంన్యాసీ
కర్మసంన్యాసీతి చాతుర్విధ్యముపాగతః। తద్యథేతి దృష్టానుశ్రవిక
విషయవైతృష్ణ్యమేత్య ప్రాక్పుణ్యకర్మవిశేషాత్సంన్యస్తః
స వైరాగ్యసంన్యాసీ। శాస్త్రజ్ఞానాత్పాపపుణ్యలోకానుభవశ్రవణా
త్ప్రపంచోపరతో దేహవాసనాం శాస్త్రవాసనాం లోకవాసనాం త్యక్త్వా
వమనాన్నమివ ప్రవృత్తిం సర్వం హేయం మత్వా సాధనచతుష్టయసంపన్నో
యః సంన్యస్యతి స ఏవ జ్ఞానసంన్యాసీ। క్రమేణ సర్వమభ్యస్య సర్వమనుభూయ
జ్ఞానవైరాగ్యాభ్యాం స్వరూపానుసంధానేన దేహమాత్రావశిష్టః సంన్యస్య
జాతరూపధరో భవతి స జ్ఞానవైరాగ్యసంన్యాసీ। బ్రహ్మచర్యం సమాప్య
గృహీ భూత్వా వానప్రస్థాశ్రమమేత్య వైరాగ్యాభావేఽప్యాశ్రమక్రమానుసారేణ
యః సంన్యస్యతి స కర్మసంన్యాసీ। స సంన్యాసః షడ్విధో భవతి

కుటీచకబహూదకహంసపరమహంసతురీయాతీతావధూతాశ్చేతి । కుటీచకః శిఖాయజ్ఞోపవీతి దండకమండలుధరః కౌపీనశాటీకంథాధరః పితృమాతృగుర్వారాధనపరః పిఠరఖనిత్రశిక్యాదిమాత్రసాధనపర ఏకత్రాన్నాదనపరః శ్వేతోర్ధ్వపుండ్రధారీ త్రిదండః । బహూదకః శిఖాదికంథాధర స్త్రిపుండ్రధారీ కుటీచకవత్సర్వసమో మధుకరవృత్త్యాష్టకబళాశీ । హంసో జటాధారీ త్రిపుండ్రోర్ధ్వపుండ్రధారీ అసంక్లృప్తమాధూకరాన్నాశీ కౌపీనఖండతుండధారీ । పరమహంసః శిఖాయజ్ఞోపవీతరహితః పంచగృహేషు కరపాత్రీ ఏకకౌపీనధారీ శాటీమేకామేకం వైణవం దండమేకశాటీధరో వా భస్మోద్ధూలనపరః సర్వత్యాగీ తురీయాతీతో గోముఖవృత్త్యా ఫలాహారీ అన్నాహారీ చేద్గృహత్రయే దేహమాత్రావశిష్టో దిగంబరః కుణపవచ్ఛరీన్వృత్తికః । అవధూతస్త్వనియమః పతితాభిశస్తవర్జనపూర్వకం సర్వవర్ణేష్వజగరవృత్త్యాహారపరః స్వరూపాను సంధానపరః ।

జగత్తావదిదం నాహం సవృక్షతృణపర్వతం । యద్బాహ్యమ్
జడమత్యంతం తత్స్యాం కథమహం విభుః ॥ ॥ 13 ॥

కాలేనాల్పేన విలయీ దేహో నాహమచేతనః ।
జడయా కర్ణశష్కుల్యా కల్పమానక్షణస్థయా ॥ ॥ 14 ॥

శూన్యాకృతిః శూన్యభవః శబ్దో నాహమచేతనః ।
త్వచా క్షణవినాశిన్యా ప్రాప్యోఽప్రాప్యోఽయమన్యథా ॥ ॥ 15 ॥

చిత్ప్రసాదోపలబ్ధాత్మా స్పర్శో నాహమచేతనః ।
లబ్ధాత్మా జిహ్వయా తుచ్ఛో లోలయా లోలసత్తయా ॥ ॥ 16 ॥

స్వల్పస్యందో ద్రవ్యనిష్ఠో రసో నాహమచేతనః ।
దృశ్యదర్శనయోర్లీనం క్షయిక్షణవినాశినోః ॥ ॥ 17 ॥

కేవలే ద్రష్టరి క్షీణం రూపం నాహమచేతనమ్ ।
నాసయా గంధజడయా క్షయిణ్యా పరికల్పితః ॥ ॥ 18 ॥

పేలవో నియతాకారో గంధో నాహమచేతనః ।
నిర్మమోమననః శాంతో గతపంచేంద్రియభ్రమః ॥ ॥ 19 ॥

శుద్ధచేతన ఏవాహం కలాకలనవర్జితః ।
చైత్యవర్జితచిన్మాత్రమహమేషోఽవభాసకః ॥ ॥ 20 ॥

సబాహ్యాభ్యంతరవ్యాపీ నిష్కలోఽహం నిరంజనః ।
నిర్వికల్పచిదాభాస ఏక ఆత్మాస్మి సర్వగః ॥ ॥ 21 ॥

మయ్యైవ చేతనేనేమే సర్వే ఘటపటాదయః ।
సూర్యాంతా అవభాస్యంతే దీపేనేవాత్మతేజసా ॥ ॥ 22 ॥

మయ్యైవైతాః స్ఫురంతీహ విచిత్రేంద్రియవృత్తయః ।
తేజసాంతఃప్రకాశేన యథాగ్నికణపంక్తయః ॥ ॥ 23 ॥

అనంతానందసంభోగా పరోపశమశాలినీ ।
శుద్ధేయం చిన్మయీ దృష్టిర్జయత్యఖిలదృష్టిషు ॥ ॥ 24 ॥

సర్వభావాంతరస్థాయ చైత్యముక్తచిదాత్మనే ।
ప్రత్యక్చైతన్యరూపాయ మహ్యమేవ నమో నమః ॥ ॥ 25 ॥

విచిత్రాః శక్తయః స్వచ్ఛాః సమా యా నిర్వికారయా ।
చితా క్రియంతే సమయా కలాకలనముక్తయా ॥ ॥ 26 ॥

కాలత్రయముపేక్షిత్ర్యా హీనాయాశ్చైత్యబంధనైః ।
చితశ్చైత్యముపేక్షిత్ర్యాః సమతైవావశిష్యతే ॥ ॥ 27 ॥

సా హి వాచామగమ్యత్వాదసత్తామివ శాశ్వతీమ్ ।
నైరాత్మసిద్ధాత్మదశాముపయాతైవ శిష్యతే ॥ ॥ 28 ॥

ఈహానీహామయైరంతర్యా చిదావలితా మలైః ।
సా చిన్నోత్పాదితుం శక్తా పాశబద్ధేవ పక్షిణీ ॥ ॥ 29 ॥

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన జంతవః ।
ధరావివరమగ్నానాం కీటానాం సమతాం గతాః ॥ ॥ 30 ॥

ఆత్మనేఽస్తు నమో మహ్యమవిచ్ఛిన్నచిదాత్మనే ।
పరామృష్టోఽస్మి లబ్ధోఽస్మి ప్రోదితోఽస్మ్యచిరాదహం ।
ఉద్ధృతోఽస్మి వికల్పేభ్యో యోఽస్మి సోఽస్మి నమోఽస్తు తే ॥ ॥ 31 ॥

తుభ్యం మహ్యమనంతాయ మహ్యం తుభ్యం చిదాత్మనే ।
నమస్తుభ్యం పరేశాయ నమో మహ్యం శివాయ చ ॥ ॥ 32 ॥

తిష్ఠన్నపి హి నాసీనో గచ్ఛన్నపి న గచ్ఛతి ।
శాంతోఽపి వ్యవహారస్థః కుర్వన్నపి న లిప్యతే ॥ ॥ 33 ॥

సులభశ్చాయమత్యంతం సుజ్ఞేయశ్చాప్తబంధువత్ ।
శరీరపద్మకుహరే సర్వేషామేవ షట్పదః ॥ ॥ 34 ॥

న మే భోగస్థితౌ వాంఛా న మే భోగవిసర్జనే ।
యదాయాతి తదాయాతు యత్ప్రయాతి ప్రయాతు తత్ ॥ ॥ 35 ॥

మనసా మనసి చ్ఛిన్నే నిరహంకారం గతే ।
భావేన గలితే భావే స్వస్థస్తిష్ఠామి కేవలః ॥ ॥ 36 ॥

నిర్భావం నిరహంకారం నిర్మనస్కమనీహితం ।
కేవలాస్పందశుద్ధాత్మన్యేవ తిష్ఠతి మే రిపుః ॥ ॥ 37 ॥

తృష్ణారజ్జుగణం ఛిత్వా మచ్ఛరీరకపంజరాత్ ।
న జానే క్వ గతోడ్డీయ నిరహంకారపక్షిణీ ॥ ॥ 38 ॥

యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
యః సమః సర్వభూతేషు జీవితం తస్య శోభతే ॥ ॥ 39 ॥

యోఽన్తఃశీతలయా బుద్ధ్యా రాగద్వేషవిముక్తయా ।
సాక్షివత్పశ్యతీదం హి జీవితం తస్య శోభతే ॥ ॥ 40 ॥

యేన సమ్యక్పరిజ్ఞాయ హేయోపాదేయముజ్ఝితా ।
చిత్తస్యాంతేఽర్పితం చిత్తం జీవితం తస్య శోభతే ॥ ॥ 41 ॥

గ్రాహ్యగ్రాహకసంబంధే క్షీణే శాంతిరుదేత్యలం ।
స్థితిమభ్యాగతా శాంతిర్మోక్షనామాభిధీయతే ॥ ॥ 42 ॥

భ్రష్టబీజోపమా భూయో జన్మాంకురవివర్జితా ।
హృది జీవద్విముక్తానాం శుద్ధా భవతి వాసనా ॥ ॥ 43 ॥

పావనీ పరమోదారా శుద్ధసత్త్వానుపాతినీ ।
ఆత్మధ్యానమయీ నిత్యా సుషుప్తిస్థేవ తిష్ఠతి ॥ ॥ 44 ॥

చేతనం చిత్తరిక్తం హి ప్రత్యక్చేతనముచ్యతే ।
నిర్మనస్కస్వభావత్వాన్న తత్ర కలనామలం ॥ ॥ 45 ॥

సా సత్యతా సా శివతా సావస్థా పారమార్థికీ ।
సర్వజ్ఞతా సా సంతృప్తిర్నతు యత్ర మనః క్షతమ్ ॥ ॥ 46 ॥

ప్రలపన్విసృజన్గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి ।
నిరస్తమననానందః సంవిన్మాత్రపరోఽస్మ్యహమ్ ॥ ॥ 47 ॥

మలం సంవేద్యముత్సృజ్య మనో నిర్మూలయన్పరమ్ ।
ఆశాపాశామలం ఛిత్త్వా సంవిన్మాత్రపరోఽస్మ్యహమ్ ॥ ॥ 48 ॥

అశుభాశుభసంకల్పః సంశాంతోఽస్మి నిరామయః ।
నష్టేష్టానిష్టకలనః సంమాత్రపరోస్మ్యహమ్ ॥ ॥ 49 ॥

ఆత్మతాపరతే త్యక్త్వా నిర్విభాగో జగత్స్థితౌ ।
వజ్రస్తంభవదాత్మానమవలంబ్య స్థిరోఽస్మ్యహమ్ ॥ ॥ 50 ॥

నిర్మలాయాం నిరాశాయాం స్వసంవిత్తౌ స్థితోఽస్మ్యహమ్ ।
ఈహితానీహితైర్ముక్తో హేయోపాదేయవర్జితః ॥ ॥ 51 ॥

కదాంతస్తోషమేష్యామి స్వప్రకాశపదే స్థితః ।
కదోపశాంతమననో ధరణీధరకందరే ॥ ॥ 52 ॥

సమేష్యామి శిలాసామ్యం నిర్వికల్పసమాధినా ।
నిరంశధ్యానవిశ్రాంతిమూకస్య మమ మస్తకే ॥ ॥ 53 ॥

కదా తార్ణం కరిష్యంతి కులాయం వనపుత్రికాః ।
సంకల్పపాదపం తృష్ణాలతం ఛిత్త్వా మనోవనమ్ ॥ ॥ 54 ॥

వితతాం భువమాసాద్య విహరాభి యథాసుఖమ్ ।
పదం తదను యాతోఽస్మి కేవలోఽస్మి జయామ్యహమ్ ॥ ॥ 55 ॥

నిర్వాణోఽస్మి నిరీహోఽస్మి నిరంశోఽస్మి నిరీప్సితః ।
స్వచ్ఛతోర్జితతా సత్తా హృద్యతా సత్యతా జ్ఞతా ॥ ॥ 56 ॥

ఆనందితోపశమతా సదా ప్రముదితోదితా ।
పూర్ణతోదారతా సత్యా కాంతిసత్తా సదైకతా ॥ ॥ 57 ॥

ఇత్యేవం చింతయన్భిక్షుః స్వరూపస్థితిమంజసా ।
నిర్వికల్పస్వరూపజ్ఞో నిర్వికల్పో బభూవ హేతి ॥ ॥ 58 ॥

ఆతురో జీవతి చేత్క్రమసంన్యాసః కర్తవ్యః ।
న శూద్రస్త్రీపతితోదక్యా సంభాషణమ్ ।
న యతేర్దేవపూజనోత్సవదర్శనమ్ ।
తస్మాన్న సంన్యాసిన ఏష లోకః ।
ఆతురకుటీచకయోర్భూలోకభువర్లోకౌ ।
బహూదకస్య స్వర్గలోకః ।
హంసస్య తపోలోకః । పరమహంసస్య సత్యలోకః ।
తురీయాతీతావధూతయోః స్వాత్మన్యేవ కైవల్యం
స్వరూపానుసంధానేన భ్రమరకీటన్యాయవత్ ।
స్వరూపానుసంధానవ్యతిరిక్తాన్యశాస్త్రాభ్యాస
ఉష్ట్రకుంకుమభారవద్వ్యర్థః । న యోగశాస్త్రప్రవృత్తిః ।
న సాంఖ్యశాస్త్రాభ్యాసః । న మంత్రతంత్రవ్యాపారః ।
నేతరశాస్త్రప్రవృత్తిర్యతేరస్తి । అస్తి చేచ్ఛవాలంకారవ
త్కర్మాచర విద్యాదూరః ।
న పరివ్రాణ్నామసంకీర్తనపరో యద్యత్కర్మ కరోతి తత్తత్ఫలమనుభవతి ।
ఏరండతైలఫేనవత్సర్వం పరిత్యజేత్ । న దేవతాప్రసాదగ్రహణమ్ ।
న బాహ్యదేవాభ్యర్చనం కుర్యాత్ । స్వవ్యతిరిక్తం సర్వం త్యక్త్వా
మధుకరవృత్త్యాహారమాహరన్కృశీభూత్వా మేదోవృద్ధిమకుర్వన్విహరేత్ ।
మాధూకరేణ కరపాత్రేణాస్యపాత్రేణ వా కాలం నయేత్ ।

ఆత్మసంమితమాహారమాహరేదాత్మవాన్యతిః ।
ఆహారస్య చ భాగౌ ద్వౌ తృతీయముదకస్య చ ।
వాయోః సంచరణార్థాయ చతుర్థమవశేషయేత్ ॥ ॥ 59 ॥

భైక్షేణ వర్తయేన్నిత్యం నైకాన్నాశీ భవేత్క్వచిత్ ।
నిరీక్షంతే త్వనుద్విగ్నాస్తద్గృహం యత్నతో వ్రజేత్ ॥ ॥ 60 ॥

పంచసప్తగృహాణాం తు భిక్షామిచ్ఛేత్క్రియావతాం ।
గోదోహమాత్రమాకాంక్షేన్నిష్క్రాంతో న పునర్వ్రజేత్ ॥ ॥ 61 ॥

నక్తాద్వరశ్చోపవాస ఉపవాసాదయాచితః ।
అయాచితాద్వరం భైక్ష్యం తస్మాత్భైక్షేణ వర్ధయేత్ ॥ ॥ 62 ॥

నైవ సవ్యాపసవ్యేన భిక్షాకాలే విశేద్గృహాన్ ।
నాతిక్రామేద్గృహం మోహాద్యత్ర దోషో న విద్యతే ॥ ॥ 63 ॥

శ్రోత్రియాన్నం న భిక్షేత శ్రద్ధాభక్తిబహిష్కృతమ్ ।
వ్రాత్యస్యాపి గృహే భిక్షేచ్ఛ్రద్ధాభక్తిపురస్కృతే ॥ ॥ 64 ॥

మాధూకరమసంక్లృప్తం ప్రాక్ప్రణీతమయాచితమ్ ।
తాత్కాలికం చోపపన్నం భైక్షం పంచవిధం స్మృతమ్ ॥ ॥ 65 ॥

మనఃసంకల్పరహితాంస్త్రీన్గృహాన్పంచ సప్త వా ।
మధుమక్షికవత్కృత్వా మాధూకరమితి స్మృతం ॥ ॥ 66 ॥

ప్రాతఃకాలే చ పూర్వేద్యుర్యద్భక్తైః ప్రార్థితం ముహుః ।
తద్భైక్షం ప్రాక్ప్రణీతం స్యాత్స్థితిం కుర్యాత్తథాపి వా ॥ ॥ 67 ॥

భిక్షాటనసముద్యోగాద్యేన కేన నిమంత్రితం ।
అయాచితం తు తద్భైక్షం భోక్తవ్యం చ ముముక్షుభిః ॥ ॥ 68 ॥

ఉపస్థానేన యత్ప్రోక్తం భిక్షార్థం బ్రాహ్మణేన తత్ ।
తాత్కాలికమితి ఖ్యాతం భోక్తవ్యం యతిభిస్తదా ॥ ॥ 69 ॥

సిద్ధమన్నం యదానీతం బ్రాహ్మణేన మఠం ప్రతి ।
ఉపపన్నమితి ప్రాహుర్మునయో మోక్షకాంక్షిణః ॥ ॥ 70 ॥

చరేన్మాధూకరం భైక్షం యతిర్మ్లేచ్ఛకులాదపి ।
ఏకాన్నం నతు భుంజీత బృహస్పతిసమాదపి ।
యాచితాయాచితాభ్యాం చ భిక్షాభ్యాం కల్పయేత్స్థితమ్ ॥ ॥ 71 ॥

న వాయుః స్పర్శదోషేణ నాగ్నిర్దహనకర్మణా ।
నాపో మూత్రపురీషాభ్యాం నాన్నదోషేణ మస్కరీ ॥ ॥ 72 ॥

విధూమే సన్నముసలే వ్యంగారే భుక్తవజ్జనే ।
కాలేఽపరాహ్ణ భూయిష్ఠే భిక్షాచరణమాచరేత్ ॥ ॥ 73 ॥

అభిశతం చ పతితం పాషండం దేవపూజకమ్ ।
వర్జయిత్వా చరేద్భైక్షం సర్వవర్ణేషు చాపది ॥ ॥ 74 ॥

ఘృతం స్వమూత్రసదృశం మధు స్యాత్సురయా సమమ్ ।
తైలం సూకరమూత్రం స్యాత్సూపం లశునసంమితమ్ ॥ ॥ 75 ॥

మాషాపూపాది గోమాంసం క్షీరం మూత్రసమం భవేత్ ।
తస్మాత్సర్వప్రయత్నేన ఘృతాదీన్వర్జయేద్యతిః ।
ఘృతసూపాదిసంయుక్తమన్నం నాద్యాత్కదాచన ॥ ॥ 76 ॥

పాత్రమస్య భవేత్పాణిస్తేన నిత్యం స్థితిం నయేత్ ।
పాణిపాత్రశ్చరన్యోగీ నాసకృద్భైక్షమాచరేత్ ॥ ॥ 77 ॥

ఆస్యేన తు యదాహారం గోవన్మృగయతే మునిః ।
తదా సమః స్యాత్సర్వేషు సోఽమృతత్వాయ కల్పతే ॥ ॥ 78 ॥

ఆజ్యం రుధిరమివ త్యజేదేకత్రాన్నం పలలమివ
గంధలేపనమశుద్ధలేపనమివ క్షారమంత్యజమివ
వస్త్రముచ్ఛిష్టపాత్రమివాభ్యంగం స్త్రీసంగమివ
మిత్రాహ్లాదకం మూత్రమివ స్పృహాం గోమాంసమివ
జ్ఞాతచరదేశం చండాలవాటికాదివ స్త్రియమహిమివ
సువర్ణం కాలకూటమివ సభాస్థలం శ్మశానస్థలమివ
రాజధానీం కుంభీపాకమివ శవపిండవదేకత్రాన్నం న
దేవతార్చనం। ప్రపంచవృత్తిం పరిత్యయ జీవన్ముక్తో భవేత్ ॥
ఆసనం పాత్రలోపశ్చ సంచయః శిష్యసంచయః ।
దివాస్వాపో వృథాలాపో యతేర్బంధకరాణి షట్ ॥ ॥ 79 ॥

వర్షాభ్యోఽన్యత్ర యత్స్థానమాసనం తదుదాహృతమ్ ।
ఉక్తాలాబ్వాదిపాత్రాణామలాభేఽన్య పరిగ్రహః ॥ ॥ 80 ॥

యతేః సంవ్యవహారాయ పాత్రలోపః స ఉచ్యతే ।
గృహీతస్య తు దండాదేర్ద్వితీయస్య పరిగ్రహః ॥ ॥ 81 ॥

కాలాంతరోపభోగార్థం సంచయః పరికీర్తితః ।
శుశ్రూషాలాభపూజార్థం యశోర్థం వా పరిగ్రహః ॥ ॥ 82 ॥

శిష్యాణాం నతు కారుణ్యాచ్ఛిష్యసంగ్రహ ఈరితః ।
విద్యా దివా ప్రకాశత్వాదవిద్యా రాత్రిరుచ్యతే ॥ ॥ 83 ॥

విద్యాభ్యాసే ప్రమాదో యః స దివాస్వాప ఉచ్యతే ।
ఆధ్యాత్మికీం కథాం ముక్త్వా భిక్షావార్తాం వినా తథా ॥ ॥ 84 ॥

అనుగ్రహం పరిప్రశ్నం వృథాజల్పోఽన్య ఉచ్యతే ।
ఏకాన్నం మదమాత్సర్యం గంధపుష్పవిభూషణమ్ ॥ ॥ 85 ॥

తాంబూలాభ్యంజనే క్రీడా భోగాకాంక్షా రసాయనమ్ ।
కత్థనం కుత్సనం స్వస్తి జ్యోతిశ్చ క్రయవిక్రయమ్ ॥ ॥ 86 ॥

క్రియాకర్మవివాదశ్చ గురువాక్యవిలంఘనమ్ ।
సంధిశ్చ విగ్రహో యానం మంచకం శుక్లవస్త్రకమ్ ॥ ॥ 87 ॥

శుక్లోత్సర్గో దివాస్వాపో భిక్షాధారస్తు తైజసమ్ ।
విషం చైవాయుధం బీజం హింసాం తైక్ష్ణ్యం చ మైథునమ్ ॥ ॥ 88 ॥

త్యక్తం సంన్యాసయోగేన గృహధర్మాదికం వ్రతమ్ ।
గోత్రాదిచరణం సర్వం పితృమాతృకులం ధనమ్ ।
ప్రతిషిద్ధాని చైతాని సేవమానో వ్రజేదధః ॥ ॥ 89 ॥

సుజీర్ణోఽపి సుజీర్ణాసు విద్వాంస్త్రీషు న విశ్వసేత్ ।
సుజీర్ణాస్వపి కంథాసు సజ్జతే జీర్ణమంబరం ॥ ॥ 90 ॥

స్థావరం జంగమం బీజం తైజసం విషమాయుధం ।
షడేతాని న గృహ్ణీయాద్యతిర్మూత్రపురీషవత్ ॥ ॥ 91 ॥

నైవాదధీత పాథేయం యతిః కించిదనాపది ।
పక్వమాపత్సు గృహ్ణీయాద్యావదన్నం నోప లభ్యతే ॥ ॥ 92 ॥

నీరుజశ్చ యువా చైవ భిక్షుర్నావసథే వసేత్ ।
పరార్థం న ప్రతిగ్రాహ్యం న దద్యాచ్చ కథంచన ॥ ॥ 93 ॥

దైన్యభావాత్తు భూతానాం సౌభగాయ యతిశ్చరేత్ ।
పక్వం వా యది వాఽపక్వం యాచమానో వ్రజేదధః ॥ ॥ 94 ॥

అన్నపానపరో భిక్షుర్వస్త్రాదీనాం ప్రతిగ్రహీ ।
ఆవికం వానావికం వా తథా పట్టపటానపి ॥ ॥ 95 ॥

ప్రతిగృహ్య యతిశ్చైతాన్పతత్యేవ న సంశయః ।
అద్వైతం నావమాశ్రిత్య జీవన్ముక్తత్వమాప్నుయాత్ ॥ ॥ 96 ॥

వాగ్దండే మౌనమాతిష్ఠేత్కాయదండే త్వభోజనమ్ ।
మానసే తు కృతే దండే ప్రాణాయామో విధీయతే ॥ ॥ 97 ॥

కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే ।
తస్మాత్కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః ॥ ॥ 98 ॥

రథ్యాయాం బహువస్త్రాణి భిక్షా సర్వత్ర లభ్యతే ।
భూమిః శయ్యాస్తి విస్తీర్ణా యతయః కేన దుఃఖితః ॥ ॥ 99 ॥

ప్రపంచమఖిలం యస్తు జ్ఞానాగ్నౌ జుహుయాద్యతిః ।
ఆత్మన్యగ్నీన్సమారోప్య సోఽగ్నిహోత్రీ మహాయతిః ॥ ॥ 100 ॥

ప్రవృత్తిర్ద్వివిధా ప్రోక్తా మార్జారీ చైవ వానరీ ।
జ్ఞానాభ్యాసవతామోతుర్వానరీభాక్త్వమేవ చ ॥ ॥ 101 ॥

నాపృష్టః కస్యచిద్బ్రూయాన్న చాన్యాయేన పృచ్ఛతః ।
జానన్నపి హి మేధావీ జడవల్లోకమాచరేత్ ॥ ॥ 102 ॥

సర్వేషామేవ పాపానాం సంఘాతే సముపస్థితే ।
తారం ద్వాదశసాహస్రమభ్యసేచ్ఛేదనం హి తత్ ॥ ॥ 103 ॥

యస్తు ద్వాదశసాహస్రం ప్రణవం జపతేఽన్వహమ్ ।
తస్య ద్వాదశభిర్మాసైః పరం బ్రహ్మ ప్రకాశతే ॥ ॥ 104 ॥
ఇత్యుపనిషత్ హరిః ఓం తత్సత్ ॥

**॥ ఇతి ద్వితీయోఽధ్యాయః ॥**

ఓం ఆప్యాయంతు మామాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ॥ సర్వాణి సర్వం బ్రహ్మోపనిషదం
మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణ
మస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే
మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి సన్న్యాసోపనిషత్సమాప్తః**